ఆందోళనలో పీఈటీ సంఘ ప్రతినిధులు, క్రీడాకారులు

శ్రీకాకుళం-నవభూమి : ఇంటర్మీడియట్ విద్యలో భాగమైన ఫిజికల్ ఎడ్యుకేషన్ శాశ్వతంగా దూరం కానుంది. ఇంటర్మీడియట్‌లో ఖాళీగా ఉన్న పీడీ పోస్టులను జూనియర్ లెక్చరర్లుగా బదలాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. తద్వారా రాష్ట్రంలో ఖాళీగా మొత్తం 199 ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులు మాయమయ్యే అవకాశం ఉంది. శ్రీకాకుళం జిల్లాకు వస్తే గత ఏడాది వరకు 42 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా, అందులో దశాబ్ద కాలం నుంచి జిల్లాలోని 16 పీడీ పోస్టులు ఖాళీగా ఉన్నా యి. వాటిని భర్తీ చేయకుండా గత ప్రభుత్వా లు కాలాయాపన చేసుకుంటూ వచ్చాయి. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 199 పీడీ పోస్టుల ను ఇతర సబ్జెక్టులకు మార్పు చేయడంతో ఇంటర్మీడియట్‌లో ఇంచుమించు ఫిజికల్ ఎ డ్యుకేషన్ పోస్టులు భూస్థాపితం అయినట్లేన ని క్రీడాకారులు, పీఈటీలు అభిప్రాయపడు తున్నారు. దీంతో ఎంపీఈడీ చదువుకున్న విద్యార్థులకు, ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న పీఈటీల ఆశలన్నీ నీరుగారినట్టే. అండర్-19 ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు, అంతర్ కళాశాలల పోటీలు నిర్వహించడానికి జిల్లా అంతటా ఒక్క ఫిజికల్ డైరెక్టర్ ఇప్పటి వరకు లేరు. ఇంటర్మీడియట్ స్థాయిలో నిర్వహించే ఎస్‌జీఎఫ్ అండర్-19 ఎవరు నిర్వహిస్తారన్నది ప్రశ్నార్థకంగా మారింది. హైస్కూల్ స్థాయితోనే సరి..ఉన్నత పాఠశాల వరకు చురుగ్గా గ్రిగ్స్ పోటీలు, స్కూల్ గేమ్స్

పోటీలు పాల్గొంటున్న విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో పూర్తిగా పీడీలు లేకపోవడం హైస్కూల్ నుంచే క్రీడలు ఆపేయాల్సి ఉంటుందని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమోషన్ ప్రాతిపదికన 30 శాతం పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా, నేరుగా 70 శాతం పోస్టులు ఎంపీఈడీ పూర్తయిన విద్యార్థులకు అవకాశం ఉంటుందని పీఈటీ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

పరిసర పరిశుభ్రతకు దోమలు అభివృద్ధి చెందకుండా చర్యలు తీసుకోండి

దెందులూరు ఏప్రిల్ 8 నవభూమి: ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు దోమల పట్ల దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఏలూరు జిల్లా మలేరియా అధికారి పిఎస్ ప్రసాద్ సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లింగపాలెం, ఏలూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పవర్ పేటలో జరుగుతున్న ఆశాడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సిబ్బందికి వెక్టార్ బోర్న్ డిసీజెస్ అనగా కీటక జనిత వ్యాధులైన మలేరియా,డెంగ్యూ,ఫైలేరియా, చికున్ గున్యా మెదడువాపు తదితర వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.దోమలు పెరిగే నీటి ఆవాసాలను తొలగించాలని,లార్వా దశలోనే నాశనం చేస్తే వ్యాధుల పెరుగుదలను నియంత్రించ వచ్చని సిబ్బందికి తెలియచేసారు.గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి సర్వే జరిపి లార్వా లను గుర్తించి నాశనం చేయాలని తద్వారా డెంగ్యూ మలేరియా వ్యాధిని గణనీయంగా తగ్గించ వచ్చని సిబ్బంది ఆ విధంగా పని చేయాలని సిబ్బందిని కోరారు. అనంతరం అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు ఎక్కువగా వడదెబ్బకు గురిఅయ్యే అవకాశం ఉందని అప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధిక వేడిలో పని చేయరాదని చల్లని ప్రదేశంలో పని చేసుకోవాలని ఎక్కువగా ద్రవ పదార్థాలు త్రాగాలని, కాటన్ దుస్తులు ధరించాలని వడ దెబ్బకు గురయ్యే వ్యక్తి అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ప్రసాద్,పద్మజ కుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి నల్లా అప్పారావు, హెల్త్ సూపర్వైజర్ ఝాన్సీ, హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు,, చింతలపూడి. శ్రీనివాస్ ఆరోగ్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ సర్వేపై రైతులకు అవగాహన కార్యక్రమం

ప్రతి రైతు భూ రీసర్వేకు సహకరించాలి

పెద్దకడబూరు ఏప్రిల్ 8 (నవభూమి) : పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో భూ రీ సర్వేపై తహశీల్దార్ గీతా ప్రియదర్శిని ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.గ్రామ పురవీధుల గుండా భూ రీ సర్వేకు సంబంధించి నినాదాలు చేస్తూ ప్రతి రైతు భూ రీ సర్వేకు సహకరించాలని కోరారు.అనంతరం గ్రామసభ నిర్వహించి,భూ రీ సర్వే వివరాలను రైతులకు తహశీల్దార్ గీతా ప్రియదర్శిని వివరించారు.గ్రామంలో సర్వే సిబ్బంది రీ సర్వే పనులను ప్రారంభిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తలారులు రెవెన్యూ సిబ్బంది సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

జొన్నాడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవతం చేయాలి: కలెక్టర్ మహేష్ కుమార్

అమలాపురం. ఏప్రిల్ 8, (నవభూమి ప్రతినిధి) : ఇటీవల నిలిచిపోయిన జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవం తం చేయాలని సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే. దారులను కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశించా రు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా అధికా రులు గుత్తేదారులతో సమావేశం నిర్వహించి రిటైనింగ్ వాల్ , గడర్లు సర్వీస్ రోడ్లు అప్రోచ్ రోడ్లు మడికి, చొప్పెల్ల చెముడు లంక వద్ద సర్వీస్ రోడ్ల నిర్మాణం పై సమీక్షించారు. అదేవిధం గా పాసర్లపూడి - మామి డి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులపై సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ త్వరిత గతిన మట్టితో నింపుతూ పటిష్ట పరచాలని వీటికి సమాంతరంగా గడర్లు కాస్టింగ్, అప్రోచ్ సర్వీస్ రోడ్లు నిర్మాణాలను చేపడుతూ ఒప్పందం మేరకు సెప్టెంబర్ నాటికి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు రహదారుల భద్రత మరి యు ప్రమాదాల నివారణ కొరకు మడికి చొప్పెల్ల, చెముడు లంక గ్రామాల వద్ద జాతీయ రహదారి కి అనుబంధంగా సర్వీస్ రోడ్లను నిర్మించి స్థానిక ప్రజానీక%శీ% రాకపోకలకు మార్గం సుగమం చేయాల న్నారు. ఎంతోకాలంగా నిలిచిపోయిన . పాసర్ల పూడి మామిడి కుదురు బైపాస్ రోడ్డు నిర్మాణ ప నులు భూసేకరణ జరిగి నంత మేరకు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమ స్యలు త్వరలో పరిష్కరిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిశాంతి, డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవో కే మాధవి, జాతీయ రహదారులు అథారిటీ ఆఫ్ ఇండియా పథక సంచాలకులు సురేంద్ర నాథ్ ,జాతీయ రహదారులు 216 సహా య ఇంజనీర్ వెంకట రమణ, సృష్టి కాంట్రాక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ గుత్తే దారుడు రామకృష్ణ, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఏసు బాబు ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బీహార్‌లాగా మార్చిన వ్యక్తి చంద్రబాబు

◆ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్రమంగా అరెస్టులు ◆ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు ◆ చంద్రబాబుకు తొత్తులుగా పోలీసులు పోలీస్ అధికారులు పనిచేస్తున్నారు

అనంతపురం బ్యూరో ఏప్రిల్ 08 నవభూమి : దేశంలో అరాచకాలు దౌర్జన్యాలు హత్యలు ఎక్కడ జరిగాయ అంటే మొదట గుర్తొచ్చేది బీహార్ రాష్ట్రం. గతంలో బీహార్ రాష్ట్రం గురించి ప్రజలు చర్చించుకునేవారు. ప్రస్తుతం బీహార్ కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హత్యలు, అరాచకాలు, దౌర్జన్యాలు, రౌడీయిజం, అఘాయిత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయని బీహార్ కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధ్వానంగా తయారయింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపై, వైసిపి నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ పథకాలను పక్కనపెట్టి చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గు ప్పించారు. శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఇటీవల ప్రత్యర్థుల చేతిలో హతమైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. తొలుత లింగమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత లింగమయ్య భార్యను కుమారులను పరామర్శించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో ఇటీవల 57 చోట్ల స్థానిక సంస్థల కు ఎన్నికలు జరిగాయని గతంలో వైసీపీ ప్రభుత్వంలో వైసిపి బీఫామ్ తో గెలిచిన ఎంపీపీ స్థానాలకు, జడ్పీ చైర్మన్ లకు, వైస్ చైర్మన్ లకు,సర్పంచులకు, ఉప సర్పంచ్లకు ఎన్నికలు జరిగితే వైసిపి పార్టీ కి చెందిన ఎంపీటీసీలను, జడ్పీటీసీలను తమ వైపు లాక్కొని 11 చోట్ల టిడిపి కూటమి వారు విజయం సాధించారన్నారు. ఏడుచోట్ల ఎంపీపీ ఎన్నికలు జరగకుండా వాయిదా వేయడం జరిగిందన్నారు. రామగిరి మండలంలో ఎంపీపీ స్థానానికి ఎన్నికలు నిర్వహిస్తే అందులో 9 మంది ఎంపీటీసీలు వైసిపి వారేనని ఒక్క ఎంపిటిసి మాత్రం టిడిపి వారు గెలిచారని అయితే రామగిరి మండల అధ్యక్ష పదవిని టిడిపి అక్రమంగా కైవసం చేసుకోవాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కుమారుడు ప్రయత్నించడం జరిగిందన్నారు. రామగిరి ఎస్సై టిడిపికి ఏజెంట్గా పని చేశారని వైసిపి ఎంపీటీసీలను బలవంతంగా పెనుకొండ తీసుకెళ్లారని వారిని కిడ్నాప్ చేసే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. రామగిరి మండల కేంద్రంలో ఎన్నికల ముందు టిడిపి వారు గొడవలకు దిగడం జరిగిందన్నారు. మార్చి నెలలో 28 ,29 తేదీలలో పాపిరెడ్డి పల్లిలో వైసిపికి చెందిన జయ చంద్రారెడ్డి పై టిడిపి వర్గీయులు దాడులు చేశారని ఆ దాడులను అడ్డుకునే ప్రయత్నం చేసిన లింగమయ్యను, ఆయన కుమారులను విచక్షణారహితంగా కొట్టడం జరిగిందన్నారు. ఈ దాడిలో కురుబ లింగమయ్య మరణించడం

జరిగిందన్నారు. లింగమయ్య కుటుంబ సభ్యులకు తమ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మాజీ మంత్రులను, మాజీ ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని అక్రమ కేసులు పెడుతున్నారని ఎద్దేవ చేశారు. మాజీ ఎంపీ నంది గా మ సురేష్ పై అక్రమ కేసులు బనాయించి నూట నలభై ఐదు రోజులపాటు జైల్లో నిర్బంధించడం జరిగిందన్నారు. అలాగే పిన్నెల్లి రామకృష్ణను కూడా అక్రమంగా అరెస్టు చేశారన్నారు. వల్లభనేని వంశీ, పోసాని కృష్ణ మురళిని కూడా అక్రమంగా కేసులు పెట్టి జైల్లో పెట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఎన్నో హామీలను ఇచ్చారని ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చ లేదని చంద్రబాబు నాయుడు ఆయన మంత్రులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు చంద్రబాబు మెప్పుకోసం వారు వాచ్మెన్ల లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. పోలీసులు కొంతమంది చంద్రబాబుకు తొత్తులుగా పనిచేస్తున్నారని అలాంటి వారిని వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చట్టం

ముందరా దోషులుగా నిలబెడతారని హెచ్చరించారు. మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ , మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై అక్రమంగా కేసులు పెట్టడం జరిగిందన్నారు. పోలీసులు తన టోపీ మీద ఉన్న సింహాలకు సెల్యూట్ చేయకుండా గౌరవించకుండా కూటమి ప్రభుత్వానికి కొమ్ము కాస్తున్నారన్నారు. ఎల్లకాలం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉండదని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వడ్డీ తో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రాంరెడ్డి, మాజీ మంత్రి శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, మాజీ ఎంపీలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఉమామహేశ్వర నాయుడు, మడకశిర ఇన్చార్జ్ ఈరలకప్ప,, సింగనమల వీరాంజనేయులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. హెలికాప్టర్లో వచ్చిన మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం బెంగళూరు లోని ఆయన నివాసం నుండి 10 గంటలకు బయలుదేరి బెంగళూరు సమీపంలోని కాన్వాయ్ ద్వారా హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడనుంచి రామగిరి మండలం కుంటి మద్ది సమీపంలో ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. ఆ తర్వాత కుంటిమద్ది గ్రామం నుండి పాపిరెడ్డి పల్లి వరకు కాన్వాయ్ ద్వారా చేరుకున్నారు. అక్కడ హత్యకు గురైన లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి తిరిగి బెంగళూరుకు హెలికాప్టర్ ద్వారా వెళ్లారు. శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి మాజీ సిఎం చేరుకోగానే వేలమంది నాయకులు ,కార్యకర్తలు అభిమానులు విచ్చేశారు. కుంటిమద్ది గ్రామం వద్ద హెలిపాడ్ వద్ద వైయస్ జగన్మోహన్ రెడ్డికి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు.

ఎలాంటి విచారణకైనా సిద్ధం..

పారిపోయే నైజం కాదు కాకాణిది

◆ కాకాణిపై టిడిపి నేతలు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలి ◆ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

◆ కాకాణిపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం

నెల్లూరు,ఏప్రిల్ 8,(నవభూమి):: కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసుల విషయంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని, అక్రమ మైనింగ్ కేసులో గోవర్ధన్ రెడ్డి ఎలాంటి విచారణకైనా సిద్ధమని.. పారిపోయే నైజం ఆయనది కాదని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.కాకాణి గోవర్ధన్ రెడ్డిపై నమోదు చేసిన అక్రమ కేసుల విషయంలో న్యాయపరంగా రక్షణ పొందేందుకే యాంటీస్ పేటరీ బెయిల్ కు అప్లై చేశారని తెలిపారు.కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధించిన బెయిల్ ఉత్తర్వులు రావడానికి కొంత ఆలస్యం జరిగే అవకాశం ఉన్నందున ఆయన న్యాయ సంప్రదింపులకు అందుబాటులో ఉండేందుకే కొంత సమయం తీసుకుంటున్నారన్నారు.కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అసత్య వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని టిడిపి నేతలకు హితవు పలికారు.ప్రతిపక్ష నేతలపై ఎవరో ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా కేసులు నమోదు చేసే సంస్కృతి ఎక్కడా లేదన్నారు.న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసు వ్యవస్థే ఇలా అక్రమ కేసులు బనాయిస్తూ.. ఉంటే ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు.కాకాణి గోవర్ధన్ రెడ్డిపై రుస్తుమ్ మైన్స్ లో అనుమతులు లేకుండా నాలుగు నెలల పాటు తన అనుచరుల ద్వారా ఇల్లీగల్ మైనింగ్ జరిపారు అనే అభియోగం మోపి పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారని తెలిపారు.టిడిపి రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా ఇలా కేసులు నమోదు చేసే సంస్కృతికి తెరలేపిందన్నారు.అధికార పార్టీ నేతలు చెప్పిందానికి పోలీసులు ఊకొడుతున్నారే తప్ప ఎక్కడ నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని ఆరోపించారు.గతంలో టిడిపి నేతలు ఈ మైన్స్ విషయంలో అక్రమ మైనింగ్ జరుగుతుందని ఆరోపించిన సమయంలో స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దీనిపై

విచారణకు ఆదేశించారాని తెలిపారు.విచారణలో అధికారులు ఇక్కడ ఎలాంటి అక్రమ మైనింగ్ జరగడంలేదని,క్లీన్ చిట్ కూడా ఇచ్చారని గుర్తు చేశారు.గోవర్ధన్ రెడ్డిపై కేవలం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి.. ఇబ్బంది పెట్టాలన్న కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అక్రమ కేసులు నమోదు అవుతున్నాయని ఆరోపించారు.ఇదేవిధంగా రేపు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తే నెల్లూరు జిల్లాలో ఇప్పుడున్న 10 మంది ఎమ్మెల్యేల్లో ఏ ఒక్క ఎమ్మెల్యే అయినా బయట తిరగ్గలడా అని ప్రశ్నించారు.రేపు మా ప్రభుత్వం వచ్చినప్పుడు ఇలాంటి కేసులే మేము నమోదు చేస్తే ఒక్కరు కూడా తప్పించుకోగలరా అని టిడిపి నేతలను ప్రశ్నించారు.ఇలా కేసులు నమోదు చేసుకుంటూ పోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని న్యాయ పోరాటం చేస్తూ చట్ట ప్రకారం రక్షణ పొందేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని తెలిపారు.కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్కడికో పారిపోలేదని యాంటీసిపేటరీ బెయిల్ వచ్చిన లేదా రాకపోయినా తీర్పు వచ్చిన తరువాత ఆయన విచారణకు హాజరవుతారన్నారు.కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఇలాంటి అసత్య వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని టిడిపి నేతలకు హితవు పలికారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వేదాంత కార్యకలాపాలు అడ్డుకున్న నిరుద్యోగులు

◆ గ్రామాభివృద్ధికి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం ◆ ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలి

ఉప్పలగుప్తం (నవభూమి): ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేదాంత రవ్వ ఆయిల్ కంపెనీ గ్రామ ప్రజల పట్ల చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈరోజు ఉదయం నాలుగు గంటల నుండి ఎస్ యానం గ్రామ నిరుద్యోగ యువకులు ప్రజలు వేదాంత రవ్వ ఆయిల్ ప్లాంట్ ను స్తంభింప చేసి మూడు గేట్లను మూసివేసి ఉద్యోగులను ఎవ్వరిని ప్లాంట్ లోపలకి వెళ్ళనీయకుండా కార్యకలాపాలు అడ్డుకుని ధర్నా నిర్వహించారు గ్రామ ప్రజల పట్ల వేదాంత అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు అనేక సందర్భాలలో హామీలు ఇచ్చి అమలు చేయకుండా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు వేదాంత అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని తేల్చి చెప్పారు ..వేదాంత పర్యవేక్షణ అధికారి సతీష్ రెడ్డి ఆందోళనకారుల వద్దకు వచ్చి చర్చలు జరిపారు డివిజనల్ రెవెన్యూ అధికారి మరియు జిల్లా కలెక్టర్ తో చరవాణిలో మాట్లాడి ఈనెల 25వ తేదీన స్థానిక శాసనసభ్యులు జిల్లా



కలెక్టర్ సమక్షంలో వేదాంత ఉన్నత స్థాయి అధికారులను రప్పించి గ్రామస్తులు మరియు నిరుద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగిన ఆందోళన అధికారుల హామీ అనంతరం విరమించారు ఈ నెల 25 వ తేదీన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి గ్రామ అభివృద్ధి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉప్పలగుప్తం ఎస్సై రాజేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు సర్పంచ్ జోగి రాజేశ్వరి రాజా ఎంపీటీసీ సభ్యులు పెట్ట అప్పారావు గ్రామ పెద్దలు దంగేటి చిట్టిబాబు లంకే భీమరాజు పులిశెట్టి దొరబాబు పలచోళ్ళ బుజ్జి అయితాబత్తుల రాజశేఖర్ పలచోళ్ళ పద్మనాభం అయితా బత్తుల అజయ్ ముత్త బత్తుల శ్రీను పలచోళ్ళ గోపి మోకా కామేశ్వరరావు పినిశెట్టి నరసింహారావు మన్నె వెంకన్న ఉండ్రు సామ్యూల్ అయితా బత్తుల మీరా సాహెబ్ రేవు రాజేష్ ఉడుము కిషోర్ మట్టా నాని తదితరులు పలచోళ్ళ సుబ్బరాజు మన్నే వాసు చీకట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన బాపట్ల జిల్లా కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డి

బ్రహ్మారెడ్డిని ఆదర్శంగా తీసుకొని పోలీస్ సిబ్బంది క్రీడలలో సత్తాచాటాలి: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల-నవభూమి : పోలీస్ సిబ్బంది క్రీడలలో సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచే వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ తో సత్కారించి ప్రశంసా పత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 ఫిబ్రవరి 2న విజయవాడలో జరిగిన 25వ కృష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటాడు. దుర్గా ఘాట్ నుండి ఈదుకుంటూ 1.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాలలో పూర్తిచేసి విజేతగా నిలిచాడు. 2025 మార్చి 24 నుండి 28 వ తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని గాంధీ నగర్ లో జరిగిన 72వ ఆల్ ఇండియా పోలీస్ ఆక్వాటిక్స్ క్లస్టర్ ఛాంపియన్షిప్ 2024-2025 పోటీలలో పాల్గొని సత్తా చాటినాడు. ఇతడు గతంలో కూడా స్విమ్మింగ్ పోటీలలో 4 మెడల్స్ సాధించాడు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చందోలు కానిస్టేబుల్ పిట్టు నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీలలో సత్తాచాటి మెడల్స్ గెలిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలోఇనుమడింపజేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా 4 మెడల్స్ గెలుపొందినాడన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, గుజరాత్ లోని గాంధీ నగర్ లో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో క్రీడా పోటీలలో పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది బ్రహ్మారెడ్డి స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

రహదారుల నిర్మాణానికి పెద్ద పీట.ఎమ్మెల్యే బండారు

మాడుగుల ఏప్రిల్ 8 నవభూమి : మాడుగుల : నియోజక వర్గం లోని చీడికాడ మండలం ఎల్బి పట్నం , కండివరం గ్రామాల్లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చ

నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
బుధవారం
9 ఏప్రిల్ 2025

ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

శ్రీకాకుళం-నవభూమి ప్రజా ఫిర్యాదుల నమో దు, పరిష్కారంలో జా ప్యం చేయొద్దని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పోలీ సు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసంలో వివిధ సమస్యలపై జిల్లా నలుమూల ల నుంచి 81 వినతులు అందాయి. ఈ వినతు లను ఎస్పీ పరిశీలించి బాధితులతో ముఖాము ఖి మాట్లాడారు. సకాలంలో పరిష్కరించాలని సంబంధిత స్టేషన్ల ఇన్‌చార్జిలను ఆదేశించారు. అలాగే వరం చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో సో మవారం చలువ కళ్లద్దాలు, క్యాప్‌లు జిల్లా పోలీసు కార్యా లయంలో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి చేతుల మీదుగా ట్రా ఫిక్ పోలీసులకు అందజేశారు. కంచిలి మండలం కేశరప డ గ్రామానికి చెందిన కొరికాన నవీన్ తల్లి క్యాన్సర్‌తో బాధపడుతుండడంతో ఎస్పీ సూచనల మేరకు డా.రెడ్డీస్ లేబరేటరీస్ ఉద్యోగులు స్పందించారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి చేతుల మీ దుగా పరిశ్రమ ఉద్యోగులు సమకూర్చిన రూ.లక్షను నవీన్‌కు అందజేశారు. డీఎస్పీ వివేకానంద, ఎస్బీ సీఐ ఇమ్మాన్యుయేల్ రాజు, జేఆర్ పురం సీఐ ఎం.ఆవతారం తదితరులు పాల్గొన్నారు.'నా కుమారుడి మృతిపై దర్యాప్తు చేయండి'తన కుమారుడు గొర్లె కన్నారావు మృతిపై అనుమానాలున్నాయని, దర్యాప్తు చేసి న్యాయం చేయాలని పొందూరు మండలం ఎరుకల కాలనీకి చెందిన గొర్లె శ్రీరాములు సోమవారం ఎస్పీ గ్రీ వెన్సులో ఫిర్యాదు చేశారు.

150 అడుగుల మోద కొండమ్మ అమ్మవారి జెండా ఎగురవేసిన గ్రామస్తులు

మాడుగుల ఏప్రిల్ 8 నవభూమి :మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి కి 150 అడుగుల వెదురు బొంగు తో అమ్మవారి జెండాను ఆవిష్కరించారు.ఏప్రిల్ 5 న అమ్మవారి పండుగ ను చాటింపు వేసి , మే 4 న చివరి రోజు అనగా అమ్మవారి హనుపు కార్యక్రమం జరుగుతుంది.ఈ జెండా వెదురు బొంగు ను గ్రామస్తులు అడవికి వెళ్ళి తీసుకువచ్చారని ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావు తెలిపారు.గెంజి ఇలవేల్పు అయినటువంటి శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి అడవి నుంచి తెచ్చిన 150 అడుగుల వెదురు బొంగు ను వారి ఇంటి వద్ద నుంచి గ్రామ పుర వీధుల్లో డప్పులు కాగడాలతో ఊరేగించి అమ్మవారి కొలువు వద్ద పండగ చాటింపు అయిన మూడు రోజుల లో అమ్మవారి జెండాను ఆవిష్కరిస్తారు.జెండా ఆవిష్కరించిన అనంతరం అమ్మవారి పండగ పనులు ప్రారంభిస్తారు.పండగ చాటింపు అయిన ఐదు రోజుల తరువాత గెంజి వారి ఇంటి వద్ద నుంచి అమ్మవారి ఘటాలు గ్రామ పుర వీధుల్లో పండుగ నెల రోజులు ఊరేగిస్తారు.అలాగే వచ్చే సంవత్సరానికి జెండా కొరకు చిన్న వెదురు బొంగు కి అమ్మవారి జెండా ను కట్టి వదిలేశారు. ఆ కర్రను ఎవరు ముట్టు కొకుండా ఉంటారని , అదే వెదురు బొంగు ను మరలా సంవత్సరానికి అమ్మవారి పండుగకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ జెండా పండుగ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉండ్రాజవరం పోతునూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

పాల్గొన్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్

దెందులూరు ఏప్రిల్ 8 నవభూమి :దెందులూరు మండలం పోతునూరు శివారు ఉండ్రాజవరం గ్రామంలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. క్లస్టర్ ఇన్చార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. గ్రామ పార్టీ కార్యదర్శి నున్న లక్ష్మణ్. ఉండ్రాజవరం బూత్ ఇంచార్జ్ బాయి రాంప్రసాద్ తెలిపారు. ఉదయం 8-00 గంటలకు దెందులూరు మండలం ఉండ్రాజవరం శ్రీ ఆంజనేయ స్వామి గుడి దగ్గర సీసీ రోడ్డు శంకుస్థాపన చేస్తారని అన్నారు.పోతునూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, మరియు కొవ్వలి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవాలు జరుగు తాయని కావున గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు , క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు , మాజీ జడ్పిటిసిలు ఎంపీటీసీలు సర్పంచులు బ్యాంక్ అధ్యక్షులు ప్రస్తుత సర్పంచులు ఎంపీటీసీలు , నీటి సంఘం అధ్యక్షులు డైరెక్టర్లు మరియు అన్ని అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొవాలని మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ తెలిపారు.

9న బెలుగుప్పలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలను స్వీకరించనున్న రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య పన్నుల మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

అనంతపురం, ఏప్రిల్ 08 నవభూమి :ఈనెల 9వ తేదీన బుధవారం బెలుగుప్పలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక %ఉ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని బెలుగుప్ప మండల కేంద్రంలోని వాసవి కల్యాణ మండపం పక్కన ఉన్న స్థలంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతోపాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. బెలుగుప్ప మండల ప్రజలు ప్రత్యేక పిజిఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విభిన్న ప్రతిభావంతుల్లోని ప్రతిభను వెలికితీద్దాం

◆ అన్ని రంగాల్లో రాణిస్తున్న దివ్యాంగ విద్యార్థులను ప్రోత్సాహిద్దాం ◆ చేయుతనిస్తున్న సిఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు

◆ దివ్యంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె

అనంత పురం ఏప్రిల్ 08 నవభూమి :విభిన్న ప్రతిబావంతుల్లో ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకొద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. సత్యసాయిజిల్లా విద్యా శాఖ సమగ్ర శిక్ష సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త చెరువు మండల కేంద్రంలోని సత్యసాయి బాబా భజన మందిరంలో దివ్యంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కల్సి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ,మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో విభిన్న ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. అలాగే విభిన్న ప్రతిభావంతులకు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి రావాల్సిన పాత బకాయిలు సుమారు రూ.54 లక్షల 24 వేలు మంజూరు చేసినట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు ఆయన విద్యార్థుల్లో మంచి నైపుణ్యం ఉందని అలాంటివారు వివిధ రంగాల్లో రాణిస్తారని వారికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దివ్యాంగ పిల్లలు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారిలో ప్రతిభకు కొదవలేదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు తల్లిదండ్రులకు చేయూతను అందిస్తున్న సర్వ శిక్ష అభియాన్ అధికారులకు వారి ఉపాధ్యాయ బృందానికి కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విభిన్న ప్రతిభావంతులకు చేయూతనందిస్తూ అన్ని విధాలుగా అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరం అన్నారు. మన తలరాతను మార్చేది విద్య తోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని వివిధ రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం సుమారు 227 మంది విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు ,వీల్ చైర్లు ,వినికిడి యంత్రాలు, రో లెటర్లు బ్రెయిలి కిట్స్ ఉపకరణాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, విద్యాశాఖ అధికారి కిష్టప్ప, చేతుల మీదుగా పంపిణీ చేశారు.

స్వయం శక్తితో మహిళలు

స్వయం ఉపాధి పొందాలి

◆ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె

◆ ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురం ఏప్రిల్ 08నవభూమి :స్వయం శక్తితో మహిళలు స్వయం ఉపాధి పొందాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మహిళలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని నల్ల మాడ ,ఓడిచెరువు, ఆమడ గూరు మండల కేంద్రాల్లో ఏపీ బీసీ కార్పొరేషన్ ఆర్థిక సహాయంతో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం ఉపాధి ఎంతో అవసరం అన్నారు. కుటుంబ పోషణ జరగాలంటే మహిళల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశంతో కల్పించిన ఉచిత కుట్టు శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ దేశం ,రాష్ట్రం పురోగ భివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.మహిళా సాధికారత కోసం ఆనాటి ముఖ్యమంత్రిగా నందమూరి తారకరామారావు హయంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్,అడ బిడ్డలకు ఆస్తి హక్కు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని అన్నారు. అదే బాటలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పయనిస్తున్నా రని పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో మహిళలకు ఉపాధి పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు. పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ, మహిళలు సొంత కాళ్లపై నిలబడడానికి ఇలాంటి ఉచిత కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి మహిళ ప్రభుత్వం కల్పించిన 90 రోజులపాటు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా ప్రతి మహిళ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.నల్లమాడ మండలం చారుపల్లి లో ఇటీవల మృతి చెందిన కిష్టప్ప కుటుంబాన్ని పరామర్శించారు. కిష్టప్ప భార్య నాగమణి, కుమార్తె నందిని కి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు వారితోపాటు నల్లమాడ టిడిపి నాయకులు అన్నం లక్ష్మీనారాయణ శ్రీరాములు చిదాంబర్ రెడ్డి, శివారెడ్డి, మధు ,వేణుగోపాల్ తదితరులు ఉన్నారు. ఓడి చెరువులో గౌనిపల్లికి చెందిన భాస్కర్ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

మీ . ఆర్టీసీ బస్సులను ఆదరించండి

◆కార్గో నిర్వాహకులపై మండిపడ్డ బద్వేల్ ఆర్టీసీ డిపో మేనేజర్ జనార్ధన్ ◆అధిక చార్జీలు వసూలు చేస్తే చర్య లు



కాశినాయన ఏప్రిల్ 08 (నవభూమి) :ఆర్టీసీ సంస్థ మీసంస్థ మీసంస్థ నడి పిస్తున్న ఆర్టీసీ బస్సుల్లో సుఖవంత మైన ప్రయాణం చేయాలని ,ఆదరిం చాలని బద్వేలు ఆర్టీసీ డిపోమేనేజర్ ఆర్.సి.జనార్ధన్ పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ళఆర్టీసీ బస్టాండ్ లో జరుగుతున్న మరమ్మ తులు, పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన ప్రయాణిస్తు న్న ప్రయాణికులను ఆర్టీసీ అందిస్తు న్నసేవలపై ఆరాతీశారు. ఈసంర్భం గా ఆయన మాట్లాడుతూ పోరుమా మిళ్ళ ఆర్టీసీ బస్టాండ్ ను గత నెల రోజులుగా మరమ్మతులు చేసి అన్ని హంగులతో తీర్చిదిద్దే పనులు జరుగుతున్నాయని, త్వరలో మీకు మంచి సేవలు అందజేసే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలన్నారు. ఏసమస్య లు వచ్చినా, అవసరం వచ్చినా నాదృష్టికి గాని, కంట్రోలర్ దృష్టికి తెచ్చినా వెంటనే పరిష్కారం చేస్తా మన్నారు. బస్సుల టైమింగ్ మార్చ డం గాని, ఇంకా అదనంగా బస్సులు నడపడం గాని చేస్తామన్నారు. ఆటో లు ఎక్కకుండా ఆర్టీసీ బస్సు లో ఎక్కాలన్నారు. వ్యాపారానికి మూల బిందువు అయిన పోరుమామిళ్ళ లో కార్గో సేవలు ఏర్పాటు చేశామని వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కానీ ఇక్కడఅతి తక్కువ మంది వినియోగించుకుం టున్నారని, ఎక్కువగా పెంచాలన్నా రు. లోటుపాట్లు ఉంటే చెప్పితే సరి దిద్దుకొంటామని చెప్పారు. డోర్ డెలి వరీ కూడా చేయించే ఏర్పాటు చేస్తా మన్నారు. బి.కోడూరు కు బస్సుసౌక ర్యం కల్పించాలని రామలక్షుమయ్య అనే వ్యక్తి ఇచ్చిన ఆర్జిని పరిశీలించా మని రేపటి నుండి బస్సు నడుపు తామన్నారు.: కార్గో సేవల నిర్వాహకులపై ఆగ్రహం : ప్రజలకు అందరికి ఆమోదయోగ్య మైన సరసమైన ధరలకు అందు బాటులో ఉండాలన్న లక్ష్యం తో కార్గో సేవలు ఏర్పాటు చేస్తే ఇష్టారా జ్యంగా నడపటం ఎప్పుడు పడితే అప్పుడు చెప్పాపెట్టకుండా మూసి వేయడం,అధిక చార్జీలు వసూలు చేయడం,ముక్కుపిండీ హమాలి చార్జీలు వసూలు చేయడం ఏమిట ని నిర్వాహకులపై మండిపడ్డారు. మీకు ఇష్టం లేకపోతే వెళ్లిపోండి,వేరే వారికి అప్పగిస్తామనిఆగ్రహంవ్యక్తం చేశారు. తనముందే ఎక్కువపార్శిల్ చార్జీలు వసూళ్లుచేస్తావా అనిమండి పడ్డారు. ఫిబ్రవరి,మార్చి నెలలో వచ్చి న పార్శిల్స్ ఎందుకు వారికి చేర్చలే దని ఇలాగైతే మానుకోవాలని, మరో సారి ఇదే పునరావృతం అయితే పరిస్థితి వేరేగా ఉంటుందని హెచ్చరించారు.: బస్టాండ్ శుభ్రం ఎక్కడ : బస్టాండ్ లో మరమ్మతులు జరు గుతున్నాయని శుభ్రం చేయకుండా గాలికి వదిలేసి చోద్యం చేస్తున్నావా అంటూ కసువు తోసి నిర్వాహకు లపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రేపటి నుండి ఎక్కడ అపరిశుభ్రంగా కని పించిన తక్షణమే తొలగించి కొత్త వారికి అప్పగిస్తామన్నారు. : అరుణాచలం కు ప్రత్యేక బస్సులు:బద్వేలు డిపోపరిసర ప్రాంత ప్రయా ణీకుల సౌకర్యార్థం బద్వేలు ఆర్టీసీ డిపో వారు బద్వేలు నుండి బెంగ ళూరు కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు ఏర్పాటు చేశారని, అరుణాచలం కు వెళ్లేందుకు ఇక్కడ నుండి శనివారం బస్సు నడుపుతు న్నామని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని బద్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు, పొరుమామిళ్ళ ప్రజలు వినియోగించుకోవాలని బద్వేల్ డిపో మేనేజర్ జనార్ధన్ పేర్కొన్నారు.

ఈతకు వెళ్లి ఎల్ఎల్సీ కాలువలో పడి బాలుడి మృతి

పెద్దకడబూరు ఏప్రిల్ 8 (నవ భూమి) :పెద్దకడబూరు మండల చిన్నకడబూరు గ్రామంలో మంగళవారం విషాద ఘటన చోటుచేసుకుంది.స్థానిక ఎల్ఎల్సీ కాలువాకు ఈత కోసం వెళ్లి చిన్నకడబూరు గ్రామానికి చెందిన బొడ్డు హనుమంతు నాగలక్ష్మి ల దంపతుల రెండవ కుమారుడు హనుమేశ్ (7) ప్రమాదవశాత్తు కాలువలో మునిగి చనిపోయాడు.కన్నకొడుకు కళ్లెదుటే విగతజీవిగా ఉండటం చూసి తల్లితండ్రుల రోదనలు స్థానికులను కలచివేశాయి.ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలి

ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర 830 రూపాయలు

రాష్ట్రంలో 1.50 కోట్ల కుటుంబాలకు పైగా గ్యాస్ కనెక్షన్లు

పెద్దకడబూరు ఏప్రిల్ 8 (నవభూమి) :పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలంటూ మంగళవారం.నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెందాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మరోసారి వంట గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందని విమర్శించారు.ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ 830 నుంచి 880 రూపాయలకు చేయడంతో రాష్ట్రంలో 1.50 కోట్ల కుటుంబాలకు పైగా గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు.గ్యాస్ ధర పెంచడం వల్ల ఏడాదికి 525 కోట్లకు పైగా బారం పడుతుందన్నారు.వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రజలపై మోపిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, రామాఒ,గూడు ఖాజా,నాగన్న,మూకన్న,శీను,ఎర్రన్న,అల్లా బకాష్,వీరేష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

27న క్యాన్సర్‌కు ఆయుర్వేద వైద్య చికిత్సపై సదస్సు

బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

అనంతపురం, ఏప్రిల్ 8 నవభూమి :27వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న శ్రేయాస్ గ్రాండ్ లో క్యాన్సర్ కు ఆయుర్వేద వైద్య చికిత్స అనే అంశంపై మెగా సదస్సు నిర్వహిస్తున్నట్లు సదరన్ స్టేట్స్ కోఆర్డినేటర్ డాక్టర్ వీరబోయిన నాగేశ్వరరావు, అధ్యక్షులు డాక్టర్ బండారు నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోగుల కుమారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు తెలిపారు. మంగళవారం అనంతపురం రాంనగర్ లో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆయుష్ వైద్య విధానానికి అధిక ప్రాధాన్యతనిస్తూ.. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయుష్ వైద్యుల నియామకాలను ఏపీపీఎస్సీ ద్వారా కాకుండా అల్లోపతి వైద్యుల నియామకం క్రమంలోనే కొనసాగించేలా పరిశీలిస్తున్నామని.. తద్వారా ఖాళీగా ఉన్న నియామకాలను సత్వరమే భర్తీ చేయొచ్చని మంత్రి తనకు ఇచ్చిన వినతి పత్రానికి సమాధానంగా చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శాంతి ప్రియ, రాష్ట్ర నాయకులు డాక్టర్ మాలిక్, అనంతపురం జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ నాయక్, కర్ణాటక రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ పి నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

జల వనరుల శాఖపై సమీక్షా సమావేశం

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

బాపట్ల - నవభూమి : వేసవి కాలం లో బాపట్ల నియోజకవర్గంలో చేపట్టే పంట కాలువలు,డ్రెయిన్స్ ల ఆధునికరణ పనుల పై ఇరిగేషన్ అధికారులు మరియు నీటి సంఘాల కమిటిలతో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ :- గత ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించింది అని అన్నారు కనీసం కాలువలో పార మట్టి గాని,గుర్రపు డెక్క గాని ఏమి తీయలేదు అని అన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే నీటి సంఘాల కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం రైతులు అవసరాలు తెలుసుకుని దానికి తగట్టుగా అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసి రైతుల కోసం పాటుపడుతుంది అని అన్నారు. అదేవిధంగా బాపట్ల నియోజకవర్గం లో టెండర్లు పిలిచిన పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జలవనరుల శాఖ సూపరడెంట్ ఇంజనీర్ వెంకటరత్నం గారు మరియు డిఈలు, ఏఈలు, నీటి సంఘల ప్రెసిడెంట్ లు, వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

మూడో రోజూ ఆగిన సీబీజీ ప్లాంట్ పనులు

కురిచేడు-నవభూమి : రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ పనులు వరుసగా మూడోరోజూ నిలిచిపోయాయి. సంస్థకు కేటాయించిన భూమి విషయమై రెవెన్యూ, అటవీశాఖల మధ్య నెలకొన్న వివాదం పరిష్కారం కాకపోవడమే ఇందుకు కారణమైంది. కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంటుకు 799.40 ఎకరాలు కేటాయించారు. ఇందులో ఉన్న చెట్లను రిలయన్స్ సంస్థ ఎక్స్‌కవేటర్లతో తొలగించే పనులు చేపట్టింది. ఈక్రమంలో అటవీ అధికారులు రంగప్రవేశం చేశారు. సదరు భూమ తమ శాఖదంటూ పనులు నిలిపివేయించారు. సోమవారం జిల్లా అటవీ శాఖాధికారి కలెక్టర్‌ను కలిశారు. మంగళవారం కనిగిరి ఆర్డీవోతో చర్చించాలని కలెక్టర్ డీఎఫ్‌వోకు సూచించారు.కొలతలు వేసిన అటవీశాఖ అధికారులుగంగదొనకొండలో 88, 90 సర్వే నంబర్లలో 799.40 ఎకరాల భూమిని సీబీజీ ప్లాంట్‌కు కేటాయించారు. దీంతో రిలయన్స్ సంస్థ ప్రతినిధులు పనులు ప్రారంభించారు. యంత్రాలతో భూమిలోని చెట్లను తొలగించి చదును చేసే పనులను చేపట్టారు. ఈనేపథ్యంలో అటవీ శాఖ అధికారులు రంగ ప్రవేశం చేశారు. ఆ భూమి తమదంటూ శనివారం పనులను అడ్డుకున్నారు. సోమవారం సైతం అటవీ శాఖాధికారులు పెద్దసంఖ్యలో వచ్చి కొలతలు వేసే పని చేపట్టారు.

జీపీఎస్ ద్వారా జియో ట్యాగింగ్ చేశారు. ఆ వివరాలను జిల్లా అటవీ శాఖాధికారికి పంపగా ఆయన కలెక్టర్ అన్సారియాను కలిసి వివరించారు. ఆమె మంగళవారం కనిగిరి ఆర్డీవోను కలిసి చర్చించాలని సూచించారు. దీంతో

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

దళితులను విడదీసే కుట్రలో కూటమి ప్రభుత్వం

ఏక సభ్య కమిషన్ రద్దు చేయాలి

అమలాపురం. ఏప్రిల్8. (నవభూమి ప్రతినిధి):ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని దళితులను విడదీసే కుట్రలో భాగంగా కూటమి ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని మాల సంఘాల ఐక్యవేదిక చైర్మన్ డిబి లోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం స్థానిక మద్దాల వారి పేటలో మాల ముఖ్య నాయకుల సమావేశం పట్టణ కౌన్సిలర్ నాగవరపు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డీబీలోక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఒకే షెడ్యూల్లో ఉన్న దళితులను విడదీసేందుకు తన రాజకీయ లబ్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు తప్పుల తడకగా ఉన్న ఏకసభ్య కమీషన్ రిపోర్టును క్యాబినెట్లో ఆమోదించి తప్పుడు మార్గంలో వర్గీకరణ చేయడానికి పూనుకుంటున్నాడని 59 ఉపకులాల్లో ఒక కులానికి లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి స్థాయిలో వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు రాజకీయ ఒత్తిళ్లకు లొంగి అసహజంగా ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు వర్గీకరణ చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని దళితులంతా ఒకే షెడ్యూల్లో ఉండాలన్న డాక్టర్ అంబేద్కర్ ఆశయాన్ని నిలబెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు జంగా బాబురావు. ఇసుకపట్ల రఘుబాబు. రేవు తిరుపతిరావు. బడుగు జేమ్స్ పాల్. జల్లి శ్రీను .పెయ్యల శ్రీనివాసరావు. బత్తుల మురళి. గొల్లపల్లి డేవిడ్. కప్పల శ్రీధర్. పిలిపే జయరాజ్. గూటం సాయి. నాగవరపు శ్రీను. పినిపే శ్రీను. ములపర్తి వెంకన్న. మాకే సిద్దు. ఈతకోట నాగేశ్వరరావు. కుంచె రమేష్ .విప్పర్తి రమణ .గడ్డం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్లలో వార్డు మన ఎమ్మెల్యే

బాపట్ల – నవభూమి :బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని 2వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు.ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి ,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి ,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు , సందు సాంబశివరావు,అంకాల శ్రీనివాసరావు, మందపాటి ఆంధ్రియ , పల్లం సరోజిని, అడే వంశి, కూచిపూడి ఝాన్సీ రాణి, ఐయినంపూడి షాలే%శీ% గిరిజ రాణి కూచిపూడి శ్యాంసుందర్ పగడం శ్యామల దేవి కామిశెట్టి సాయిబాబు వివిధ శాఖల అధికారులు,తెలుగుదేశం, జనసేన,బిజెపి,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్‌పేట పీహెచ్‌సీ వైద్యులపై విచారణ

స్టాఫ్ నర్స్ ఫిర్యాదు

ఆత్మకూరు నవభూమి ఏప్రిల్ 8 : ఏఎస్ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ల స్టాఫ్ నర్స్ లక్ష్మి నా మధ్య జరుగుతున్న పలు అభియోగాల పై జిల్లా అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు. విచారణకు వచ్చిన అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏఎస్ పేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ గా పని చేస్తున్న లక్ష్మి ఇటీవల స్పందనలో వైద్యులు తనపై కక్ష సాధింపు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు . ఆ మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలువురు అధికారులు విచారణ చేపట్టి నారు . మంగళవారం ఆత్మకూరు ఆర్డీవో బి పావని జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ వి సుజాత ,డిసిహెచ్ఎస్ శేషారత్నం ,జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, విచారణ చేపట్టారు,. ఆ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు,సిబ్బంది , సూపర్వైజర్లు ,ఫీల్డ్ సిబ్బంది నుంచి వేరు వేరు గా లిఖిత పూర్వకంగా పూర్తి వివరాలను సేకరించారు, నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. అయితే గతంలో కూడా ఇదేవిధంగా స్టాఫ్ నర్స్ వైద్యుల పై ఆమెకు జరుగుతున్న ఇబ్బందికర పరిస్థితి ని పిర్యాదు చేశారు. సంబంధిత అధికారులు వచ్చి విచారణ జరిపి వెళ్లారు. అయితే ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ వారిపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఈ సారి అయినా వీరి మధ్య జరుగుతున్న వివాదం పై ఉన్నతాధికారులు చర్యలు చేపడతారా లేదా అని వైద్యశాల సిబ్బంది, ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటు చేశాం

◆ ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని శరవేగంగా ముందుకు తీసుకెళ్తాం ◆ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి మండలంలో కూడా ఏర్పాటు చేస్తాం

అనంతపురం, ఏప్రిల్ 08 : నవభూమి :ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశలోనే మండల కేంద్రంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, అర్జీలన్నీ ఒక బాధ్యతతో పరిష్కరిస్తామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో మంత్రి మొక్కను నాటారు. అనంతరం అక్కడే రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. తదనంతరం ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడి వారిని మంత్రి పేరుపేరునా పలకరించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సుదీర్ఘకాలం ఉండడంతో సమావేశాల్లో ఎక్కువ కాలం గడపడం, అనేక సమస్యలపై ఫోన్లు రావడం జరిగిందని, ఇలాంటివన్నీ చూసిన తర్వాత ఒక కార్యక్రమం రూపొందించాలనుకున్నామన్నారు. 30 ఏళ్లుగా మీలో ఒకడిగా భావించి నన్ను ఈ స్థాయి తీసుకొచ్చిన ఉరవకొండ నియోజకవర్గం ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తనపై ఉందన్నారు. రాష్ట్రంలో తనకున్న బాధ్యతలను ఒకవైపు నిర్వర్తిస్తూనే, నియోజకవర్గ బాధ్యతలను కూడా పూర్తిస్థాయిలో చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా జిల్లాకు, ఉరవకొండ నియోజకవర్గంకు మొదటి కూలీగానే పనిచేస్తానన్నారు. తన ఆలోచనలు, దృక్పథంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. మీలో ఒకడిగా మీ కష్టాలను, కన్నీళ్లను, బాధలను చూసి సమస్యలను పరిష్కారం చేసే దిశలోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో అప్పులను వారసత్వంగా ఇచ్చారని, ఆస్తులు లేకుండా అప్పులు ఇచ్చిపోతే ఆ కుటుంబాన్ని నెట్టుకు రావడం ఎంత భయంకరంగా ఉంటుందో ఈరోజు రాష్ట్రంలో కూడా ఆర్థిక పరిస్థితి అంతే అస్తవ్యస్తంగా ఉందన్నారు. పూర్తి అప్పులమయం అయిపోయిందని, శుక్రవారం రోజు బ్యాంకుల నుంచి అప్పు కట్టాలని తనకు ఫోన్లు వస్తాయన్నారు. వీటన్నిటిని నడుమ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అన్నింటినీ సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. మన ఆదాయం ఎంత, మన ఖర్చు ఎంత అనేది మామూలుగా చెప్పాలంటే రాష్ట్ర మొత్తం వచ్చే ఆదాయం, కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఆదాయం మొత్తం తీసుకుంటే మనం ప్రభుత్వాన్ని నడపడానికి, జీతభత్యాలకు, పాత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలు కట్టేందుకు సరిగ్గా సరిపోతుందని, ఒక్క రూపాయి మిగలడం లేదన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు ఎలా నడపాలి, మధ్యాహ్న భోజనం ఎలా నడపాలి, లాంటివన్నీ ఆపలేని పథకాలని, వీటన్నిటిని నడపాలంటే అప్పుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి ఉందన్నారు. వీటితోపాటు హంద్రీనీవా కాలువ, జిబిసి కాలువ, విడపనకల్లు నుంచి గడేకల్లుకు, వి.కొత్తకోటకు, హావలిగి రోడ్డు, తాగునీటి ఏర్పాట్లు, ప్రజల ఆశలు, ఇబ్బందులు అన్నిటినీ సమతూకం చేసుకుంటూ ముందుకెళ్లడం అంటే కత్తి మీద సాములాంటిదే అన్నారు. మీరు పెట్టిన నమ్మకం వమ్ము కానీయకుండా రోజుకు మరిన్ని గంటలు అదనంగా కష్టపడతామని, తగ్గేది లేకుండా పని చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తామని, నియోజకవర్గంలో గతంలో లాగా అభివృద్ధిని ఎలా అయితే పరుగులు పెట్టించామో అలాగే నియోజకవర్గంలో అభివృద్ధిని శరవేగంగా ముందుకు తీసుకెళ్తామన్నారు. ఉరవకొండలో డిగ్రీ, జూనియర్ కాలేజీలు, హాస్పిటల్ ఏర్పాటు, జిబిసి కెనాల్ కు సిమెంట్ లైనింగ్, తాగునీటి పైప్ లైన్లు తమ హయాంలోనే ఏర్పాటు చేశామని, ఇంతకుముందు మనం చేసిన పనులు ఆగిపోతే మళ్ళీ ఇప్పుడు మొదలు పెట్టాల్సిన పరిస్థితి ఉందన్నారు. జిల్లాకు అదనంగా నీళ్లు వస్తే తప్ప మన జీవితాలు మారవని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో లేనటువంటి విధంగా 3,800 కోట్ల బడ్జెట్ కేటాయింపులు హంద్రీనీవా కాలువకు కేటాయించామని గర్వంగా చెబుతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశీస్సులతోనే అది చేయగలిగామని, జిల్లాపై ఉన్న ప్రేమ, బాధ్యతతోనే చేశామన్నారు. కేవలం కేటాయింపులు మాత్రమే చేయలేదని, కేటాయింపులు చేసిన మరుసటి రోజు నుంచే పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వంలో గంపమన్ను తీయలేదని, కానీ మనం సంవత్సరంలోనే ఎన్ని కష్టాలు వచ్చినా ఇంకా నిలదొక్కుకోకుండా బడ్జెట్ కేటాయింపులు పెట్టి పనులు ప్రారంభించామని, సోమవారం వెళ్లి చూస్తే 10 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. 70 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకోవడం జరిగిందని, భగవంతుడు సహకరిస్తే ఈ సీజన్లోనే పనులు పూర్తి చేసి 10, 12 మోటర్లు వేసుకునేలా చేస్తే నీళ్ల ఇబ్బందులు లేకుండా పోతుందన్నారు. రైతుల ఇబ్బందులు తీరాలంటే నీళ్లు ఇస్తే ఎవరి పని వాళ్లు చేసుకుంటారన్నారు. కాలువలను సజావుగా నిర్వర్తించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తాను ఎక్కడున్నా ఉరవకొండలో అభివృద్ధి పనులు శరీవేగంగా జరుగుతాయని, హంద్రీనీవా కాలువ కింద డబ్బులు రానటువంటి రైతులకు 50 కోట్ల రూపాయలను విడుదల చేశామని, కాలువలు తవ్వేందుకు భూ సేకరణ కోసం మరో 30 కోట్లు ఇస్తున్నామన్నారు. వజ్రకరూరు మండలంలో కాలువల పనులకు

డబ్బులు కేటాయింపులు చేసుకున్నామన్నారు. విడపనకల్లు నుంచి గడేకల్లుకు వెళ్లే రోడ్డును మంజూరు చేయించామని, తొందరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ ఒక్క పని ఆగేదానికి లేదని, నియోజకవర్గం రుణం తీర్చుకునేందుకు పనిచేస్తూనే ఉంటామన్నారు.ఉరవకొండలో ప్రతి కులానికి ఒక కమ్యూనిటీ హాల్ ఉండాలనే ఉద్దేశంతో గతంలో ఊహించని రీతిలో నిధులు కేటాయించామన్నారు. వాల్మీకి కమ్యూనిటీ హాల్ కి 50 లక్షలు రూపాయలు, కురుబ సామాజిక వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ కి 50 లక్షలు, ఎస్సీల కమ్యూనిటీ హాల్ కి రూ. 50 లక్షలు, మైనార్టీ కమ్యూనిటీ హాల్ కి రూ. 50 లక్షలు, యాదవుల కమ్యూనిటీ హాల్ కి 30 లక్షల రూపాయలు, కృష్ణదేవరాయల బలిజ సామాజిక వర్గానికి చెందిన కమ్యూనిటీ హాల్ కి నిధులు కేటాయించామని, ప్రతి కులానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అభివృద్ధిలోను, సామాజిక అభివృద్ధిలోనూ రెండింటినీ సమతూకంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. తనకు కష్టమైనా సరే నియోజకవర్గంలో మీ పనులు ఆగకూడదనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

ఈరోజు పెద్ద ఎత్తున పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఇందులో ప్రజల అర్జీలను రాసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశామని, ప్రతి అర్జీకి రసీదు ఇస్తారని, కంప్యూటర్లో ఎంట్రీ చేస్తారని, ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారన్నారు. ఇందులో మీరు ఇచ్చే అర్జీని నమోదు చేసుకుని ఆన్లైన్లో నమోదు చేస్తారని, అధికారులు మీ వద్దకు వచ్చి విచారణ చేసి అర్జీలను పరిష్కరిస్తారని, వచ్చిన అర్జీలలో ఎన్ని పరిష్కారం అయ్యాయి ఎన్ని చేయాల్సి ఉంది అనే దానిపై తాను పర్యవేక్షణ చేస్తానన్నారు.

విడపనకల్లు మండలంలో ఎన్ని అర్జీలు వచ్చాయి ఎన్ని పరిష్కరించారు అనేది వారానికి ఒకటి రెండు రోజులు పరిశీలన చేస్తామని, భూమికి సంబంధించిన పలు సమస్యలలో ఇబ్బందులు వస్తాయని, వాటిలో చేయగలిగినవి ఖచ్చితంగా పరిష్కరిస్తామని, మిగిలినవి నీళ్లు, రోడ్లు, డ్రైనేజీలు, సిమెంట్ రోడ్లు, కరెంట్ లైన్స్ కావాలన్నా ఏదో ఒక దశలో వాటన్నిటికీ పరిష్కారం చూపిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి మండలంలో కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

జగన్ రెడ్డి ముందు మీ ఇంట్లో న్యాయం చెయ్

◆ ఆ తర్వాత ప్రజల వద్దకు రా.. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన ◆ 10నెలల్లోనే 40కోట్లతో అభివృద్ధి పనులు చేశాం

◆ మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే

అనంత పురం ఏప్రిల్ 08నవభూమి: వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి ముందు తన ఇంట్లో వారికి న్యాయం చేసి.. తర్వాత ప్రజాక్షేత్రంలోకి రావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నగరంలోని 11 డివిజన్ లో ఆయన మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి అధికారులతో కలసి కాలనీలో పర్యటించారు. పాతూరు లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇంటింటికీ వెళ్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చాలా చోట్ల ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని ప్రజలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్లలో కనీసం ఒక డ్రైనేజీ కూడా తీయలేదని, తట్టెడు మట్టి ఎత్తలేదని విమర్శలు చేశారు. తామ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 40 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరలోనే చేపడతామన్నారు. 88 కోట్లతో నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామన్నారు. 16 కోట్లతో డంపింగ్ క్లియరెన్స్ పనులు చేపట్టామని వివరించారు. త్వరలోనే అనంతపురం నగరానికి కూతవేటు దూరంలో ఉన్న ఒక స్థలంలోకి ఈ డంపింగ్ తరలిస్తామని.. ఇందుకు కలెక్టర్ క్లియరెన్స్ రావాల్సిన ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో తాము ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం పనిచేస్తున్నామని ఆయన వివరించారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పన పై దృష్టి సారించినట్లు చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక మాత్రమే నగరంలో అభివృద్ధి కనిపిస్తోందన్నారు.మరోవైపు జగన్ రెడ్డి జిల్లా పర్యటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్ కి మొదటినుంచిశవరాజకీయాలు చేయడం అలవాటని..గతంలో వివేకానంద రెడ్డి హత్య విషయాన్ని ప్రస్తావించారు. మీ సొంత బాబాయిని హత్యను కూడా రాజకీయాలకు వాడుకున్నావంటూ విమర్శలు చేశారు. మీ చెల్లి న్యాయం చేయాలంటూ వస్తే ఏం చేశావని ఆయన ప్రశ్నించారు. మీ ఇంట్లో మీ తల్లి చెల్లెళ్లకు న్యాయం చేసిన తర్వాత ప్రజల్లోకి రావాలన్నారు. పాపిరెడ్డి పల్లి గ్రామంలో జరిగిన సంఘటన



క్షణికావేశంలోనే జరిగిందన్నారు. అయితే దీనిని కులాలకు పార్టీలకు ఆపాదిస్తున్నారంటూ మండిపడ్డారు. గతంలో తోపుదుర్తి మహేశ్వర్ రెడ్డిని హత్య చేసినప్పుడు ఎందుకు పరామర్శించలేదని విమర్శించారు. బలహీన వర్గాలతో రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఎం హెచ్ ఓ విష్ణుమూర్తి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు రూపనగుడి రవి కుమార్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణ, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, మహిళా నాయకురాలు వడ్డే భవాని, మంజుల, టిడిపి నాయకులు వేలూరు మారుతి నాయుడు, ఈడిగ నాగభూషణం, ఇమ్రాన్, తాటి మధు, వెంకటేశ్వర రెడ్డి, బెస్త అంజి, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలి

బాపట్ల – నవభూమి :సఖి వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గృహ హింస నుంచి రక్షణ కోరి వచ్చే బాధిత మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ రక్షణ కవచంలా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఏర్పాటైన సఖి వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఎంతో ఉపయుక్తం అన్నారు. సమాజంలో వివిధ రకాలుగా గృహ హింసకు మహిళలు గురవుతున్నారని చెప్పారు. మహిళల హక్కులకు భంగం కలిగించే పరిస్థితి, లైంగిక అవేధింపులు, తదితరమైన ప్రమాదంలో అన్న మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కొరకే సఖి వన్ స్టాప్ సెంటర్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి ఏర్పాటు చేశాయన్నారు. జిల్లాలో ఎక్కడనుండైనా, ఎలాంటి ప్రమాదకరమైన పరిస్థితుల్లోనైనా మహిళలు ఉన్నట్లు సమాచారం వస్తే తక్షణమే సఖి వన్ స్టాప్ సెంటర్ తమ కార్యకలాపాలను ప్రారంభించాలన్నారు. రాజకీయ ఒత్తిడిలు, ప్రలోభాలకు ఎట్టి పరిస్థితులలో గురికారాదన్నారు. అత్యవసరంగా బాధిత మహిళలు ఈ కేంద్రానికి వస్తే ఐదు రోజులపాటు

ఆశ్రయం కల్పించే అంశాలపై ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ఓ బాధిత మహిళతో కలెక్టర్ మాట్లాడారు. న్యాయ సలహాలు, సేవలు, వసతి సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఇక్కడ 14 పోస్టులలో 11 మాత్రమే భర్తీ కాగా, ఒక్కొక్కరిని పిలిచి, వారి విధుల నిర్వహణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఈ కేంద్రానికి పురుషులను ఎట్టి పరిస్థితులలో అనుమానించరాదన్నారు. ఎవరూ ఇక్కడకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిబ్బంది చిత్తశుద్ధితో పని చేస్తే బాధిత మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి రాధ మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, తదితరులు ఉన్నారు.

అంతర్గత సిసి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల – నవభూమి : బాపట్ల పట్టణంలోని 5వ వార్డులో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించబోయో అంతర్గత సిసి డ్రైన్ నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రరాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ ప్రజల సౌఖ్యార్థం నివాస ప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన మహిళను కాపాడిన బాపట్ల పోలీసులు

బాపట్ల – నవభూమి : మంగళవారం బాపట్ల నుండి గుంటూరు వెళ్ళు రోడ్లో ఉన్న నాగరాజు కాలువలో ఒక మహిళ ఆత్మహత్యకు యత్నించి చనిపోవాలనే ఉద్దేశంతో కాలువలోకి దూకింది. అటుగా వెళుతున్న బాపట్ల విజిలెన్స్ కానిస్టేబుల్స్, లవ్ తేజ, నాగరాజులు ఆమెను గమనించి వేంటనే అక్కడ ఉన్న కొంతమంది వ్యక్తుల సహకారంతో కాలువలోకి దిగి మహిళను కాపాడారు. వెంటనే బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించి మహిళను వారికి అప్పచెప్పారు. మహిళ వివరాలు ఆత్మహత్యకు యత్నించడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

వాడపల్లి ఉత్సవాలను విజయవంతం చేయాలి

చలివేంద్రాల ఏర్పాటు

పంగులూరు-నవభూమి :పంగులూరులోని ప్రధాన కూడళ్లలో సోమవారం మూడు చలివేంద్రాలను ఎంపీడీవో స్వరూపారాణి ప్రారంభించారు. బస్ స్టాండ్ సెంటర్‌తో పాటు శేణుగోపాలస్వామి ఆలయం, మరో బస్ షెల్టర్ వద్ద వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామ పంచాయతీ వారు ప్రజల దాహార్తిని తీర్చేందుకు వీటిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుమంత్, టీడీపీ నేతలు మేడ సుబ్బారావు, చిలుకూరి కోటయ్య, గుడిపూడి రామారావు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సంధ్య, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.వడగాలులపై జాగ్రత్తలు పాటించండి : తహసీల్దార్ గోపీకృష్ణఎండలు ముదురుతున్న నేపథ్యంలో వేడి గాలుల ప్రభావం నుంచి జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ గోపీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం కార్యాలయం ప్రాంగణంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచేందుకు చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. వేడి గాలుల తీవ్రతను సిబ్బందికి వివరించి, తీసుకోవలసిన జాగ్రత్తతలను తెలిపారు. కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి గొట్టిపాటితో ఇంటర్నేషనల్ హైడ్రో అసోసియేషన్ ప్రతినిధుల భేటీ

పీఎస్పీల ఏర్పాటు, నిర్వహణ, అమలు తీరుపై చర్చించిన ఐహెచ్ఏ ప్రతినిధులు

పునరుత్పాదక విద్యుత్ యూనిట్లకు సింగిల్ విండో అనుమతులు మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి, ఏప్రిల్ 8 (నవభూమి) పునరుత్పాదక విద్యుత్ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రాజెక్టుల నిర్మాణాలకు సింగిల్ విండో విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. అమరావతి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నాడు ఇంటర్నేషనల్ హైడ్రో అసోసియేషన్ (ఐహెచ్ఏ) ప్రతినిధులు మంత్రి గొట్టిపాటితో భేటీ అయ్యారు. ఈ క్రమంలో ఐహెచ్ఏ ప్రతినిధులతో మాట్లాడిన మంత్రి... రాష్ట్రంలో పీఎస్పీల నిర్మాణం, నిర్వహణ, అమలుపై చర్చించారు. రాష్ట్రంలోని యాగంటి, రాజుపాలెం, గడికోట, అరవేటిపల్లి, దిన్నేపల్లి ప్రాంతాల్లో సుమారు 5000 మెగావాట్లతో ఏర్పాటు చేయబోయే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను మంత్రి గొట్టిపాటి ఐహెచ్ఏ ప్రతినిధులకు తెలియజేశారు. అదే విధంగా రాష్ట్రంలో ప్రాజెక్టులు ఏర్పాటు చేసే వారికి సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తున్నామని, పెట్టుబడిదారులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే నెంబర్ వన్‌గా ఆంధ్రప్రదేశ్ ను నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే పీఎస్పీల ఏర్పాటుకూ పూర్తి స్థాయి ప్రోత్సాహం అందిస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 50కి పైగా దేశాల్లో పీఎస్పీల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించి ఐహెచ్ఏ ఎంతో కీలకంగా వ్యవహరిస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. పీఎస్పీల నిర్వహణలో ఐహెచ్ఏ కీలకంగా వ్యవహరిస్తుందని తెలపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే పీఎస్పీలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని ఐహెచ్ఏ ప్రతినిధులు పేర్కొన్నారు.

కానిస్టేబుల్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ

కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

బాపట్ల - నవభూమి : బాపట్ల జిల్లా వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ 274 బిల్లా రమేష్ వ్యక్తిగత కారణాలతో వేటపాలెం మండలం, పంచాయతీ పరిధిలో ప్రసాద్ పేటలోని తన స్వగృహం నందు సోమవారం ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. మంగళవారం సాయంత్రం ఆయన పార్థివ దేహానికి జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు ల సారధ్యంలో పోలీస్ లాంచనాలతో స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. తోటి ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు తీవ్ర శోకసంద్రంతో అంతిమయాత్ర నిర్వహించారు. కానిస్టేబుల్ బిల్లా రమేష్ మృతి పట్ల జిల్లా ఎస్పీ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు మరణం అనేది సమస్యకు పరిష్కారం కాదన్నారు సమాజంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమస్య ఉంటుందన్నారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఖచ్చితంగా ఉంటుందని సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ సమాలోచన నిర్ణయాలతో ఆ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని వారిపై ఆధారపడి జీవిస్తున్న వారికి అండగా భరోసాగా నిలవాలన్నారు. తొందరపాటు నిర్ణయాలతో బలవన్మరణానికి పాల్పడవద్దని తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు రూ.25,000/- నగదు పోలీసు అధికారులు అందజేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసినారు.

డ్రైనేజ్ ఆక్రమణలు తొలగింపు

బాపట్ల - నవభూమి : పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గల అండర్ డ్రైనేజీ వద్ద చిరు వ్యాపారుల ఆక్రమించి ట్రాఫిక్ అంతరాయం గా ఉందని వాటిని పట్టణ సీఐ రాంబాబు తొలగించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేసినటువంటి సీఐను పట్టణ అభినందించారు.

అనాథ శిశువులను కొట్టినా,తిట్టినా,

నా పిల్లలను కొట్టినట్లే...

బాపట్ల - నవభూమి : అనాథ శిశువులను నా పిల్లలను చూసుకున్నట్లే చూసుకుంటాను, వారి బాగోగులు స్వయంగా పర్యవేక్షిస్తానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే శిశు గృహ, బాలసదన్ లను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నలుగురు శిశువులే ఉండగా దస్త్రాలలో తొమ్మిది మంది అనాథ శిశువులు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఏడాది లోపు వయసు ఉన్న నలుగురు శిశువులనే ఇక్కడే ఉంచామని, మిగిలిన చిన్నారులు అంగన్ వాడి కేంద్రంలో ఉన్నారని సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనాథ శిశువులకు అందిస్తున్న పోషణ, వారి సంరక్షణ చర్యలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలను ఆయన పరిశీలించారు. శిశు గృహ మేనేజర్, మరొక సిబ్బంది విధులకు ఆలస్యంగా రావడంపై చార్జిమెమో జారీ చేయాలని ఆదేశించారు. ఏడాది బాలిక బలహీనంగా ఉండడంపై సిబ్బందిని ప్రశ్నించారు. కొద్దిరోజులుగా ఆ బాలిక ఏమి తింటున్నా వాంతులు అవుతున్నాయని, దీంతో బలహీన పడిందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారితో కలెక్టర్ ఫోన్ లోనే మాట్లాడారు. ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఏరియా వైద్యశాలలోని చిన్నపిల్లల వైద్యులు ప్రతిరోజు శిశు గృహాన్ని తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రంలోగా ఒక సమయాన్ని ఎంచుకుని వైద్య పరీక్షలు చేసి వెళ్లాలని ఆదేశించారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.అనాథ శిశువులు ఆశ్రయం పొందుతున్న శిశు గృహంలో సిసి కెమెరాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ పనిచేసే సిబ్బందిలో ఒక ఆయా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. అనాథ పిల్లలను ఆమె కొడుతున్నట్లు సమాచారం వచ్చిందని, అలా చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తక్షణమే సీసీ కెమెరాలు బిగించండి, వాటిని కలెక్టర్, ఎస్పీ, ఐ సి డి ఎస్ పి డి, డిఎం అండ్ హెచ్ ఓ ఫోన్ లకు అనుసంధానించాలన్నారు. వారిని నా పిల్లల్లా చూసుకుంటాను. సీసీ కెమెరాలలో నిరంతరం పర్యవేక్షిస్తానన్నారు. వారి మీద ఈగ వాలినా ఒప్పుకునేది లేదు. వారిని కొట్టినా,... తిట్టినా,... నా పిల్లలను కొట్టినట్లుగానే భావిస్తాను, తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామని మందలించారు. అనాథ పిల్లలపట్ల నిర్లప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మీకిస్తున్న వేతనాలకు న్యాయబద్ధంగా చిత్తశుద్ధితో పనిచేయాలని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనంతరం బాలసదన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న అనాథ బాలికలు, పాక్షిక అనాథ బాలికల వివరాలపై ఆరా తీశారు. బాలికలంతా సమీపంలోని పాఠశాలకు వెళ్లడంతో వసతులు, సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. బంకర్ కాట్స్, బెడ్లు, తాగునీటి వసతి, మరుగుదొడ్లు సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాల సదన్ లోని గదులన్నిటిని ఆయన పరిశీలించారు. బాలికలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి.రాధా మాధవి, డి సి పి ఓ పురుషోత్తం, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చిత్తశుద్ధితో చేయాలి

కలెక్టర్ జె. వెంకట మురళి

బాపట్ల - నవభూమి : ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2025-2026 ఆర్థిక సంవత్సరంలో 10వేల కుటుంబాలకు పాడి పశువులను అందజేయాలని లక్ష్యంగా నిర్దేశించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని పశు వైద్య శాఖ అధికారిని ఆయన ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రెండు పశువుల చొప్పున ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు శ్రీనిధి ఉన్నతి మరియు బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పశువుల పంపిణీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలని అయన అధికారులకు సూచించారు. పశువుల నీటి తొట్టెల నిర్మాణ లక్ష్యాలను ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. వికలాంగులు మరియు హెల్త్ పెన్షన్ల విషయమై పి డి డి ఆర్ డి ఏ తో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆరా తీశారు. పెన్షన్ల పంపిణీలో ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో 10వేల ఎకరాలలో పశుగ్రాసం పెంచేందుకు లక్ష్యంగా నిర్దేశించిందని ఆయన తెలిపారు. ఇందుకోసం జిల్లాలో ఒక్కొక్క పంచాయతీలో 50 ఎకరాల చొప్పున స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఎ పి డి ను ఆయన ఆదేశించారు. ఆ స్థలంలో బోర్లు వేయించి వాటి ద్వారా గడ్డిని పెంచాలన్నారు. ఆ స్థలాలను స్వయం సహాయక సంఘాలకు అందజేయాలన్నారు. ఆ స్థలంలో పెరిగిన గడ్డిని ప్రతి ఇంటికి అందజేసి నామమాత్రంగా డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు. ఆ డబ్బును ఆ సంఘాల అవసరాలకు వాడతారని ఆయన తెలిపారు. ఇందు కొరకు రెవెన్యూ శాఖ,వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ, ఎంపీడీవోలు, ఎల్డీఎం, జిఎండిఐసి, ఎన్నారైజిఎస్, డిప్యూటీ జెడ్పీ సీఈవో, ఏడి హార్టికల్చర్, డిపిఓతో సమన్వయం చేసుకొని ఒక ప్రణాళిక తయారు చేయాలని డి ఆర్ డి ఏ పి డి కి ఆయన సూచించారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణపై మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆరా తీశారు. అన్న క్యాంటీన్ కి వచ్చే వారి వివరాలను నమోదు చేయాలని అన్నారు. వారి నుండి ప్రజాభిప్రాయం సేకరించాలని తెలిపారు. అన్న క్యాంటీన్ కి వచ్చే వారికి సంతృప్తికరమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామాల్లో, పట్టణాలలో శానిటేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ, పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా చెత్త కనపడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, డిఆర్‌డిఎపిడి కె.శ్రీనివాసరావు, బాపట్ల, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పిజిఆర్ఎస్ అర్జీని

తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఆత్మకూరు మండల కేంద్రం పరిధిలో పిజిఆర్ఎస్ అర్జీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- అర్జీదారుని భూమి విషయమై సమగ్రంగా జిల్లా కలెక్టర్ పరిశీలన

అనంతపురం, ఏప్రిల్ 08 : నవభూమి :క్షేత్రస్థాయిలో రెవెన్యూ సదస్సులలో ఇచ్చిన (పీజీఆర్ఎస్) అర్జీని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తనిఖీ చేశారు. మంగళవారం సాయంత్రం ఆత్మకూరు మండల కేంద్రం పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ల్ వచ్చిన అర్జీని జిల్లా కలెక్టర్ పరిశీలించి, అర్జీదారుల పిటిషన్ పై సమగ్రంగా పరిశీలన చేశారు.ఆత్మకూరు మండల కేంద్రం పరిధిలోని హరిజన లక్ష్మమ్మ %ఎ/శీ% పెద్దన్న అనే అర్జీదారురాలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో సర్వేనెంబర్ 547/7 లో ఉన్న ప్రభుత్వ భూమిలో 4.24 ఎకరాలను డిపట్టా కింద తమకు ఇచ్చారని, భూమిని ఆక్రమించి తలారి రామాంజనేయులు, ఓబన్న, కేశవ, హరీష్, జయకుమార్ తదితరులు సాగు చేసుకుంటున్నారని అర్జీని అందించారు. ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సంబంధిత పొలంలో పర్యటన చేసి సమగ్రంగా వివరాలు ఆరా తీశారు. ఆర్ఐతో పిటిషన్ ని చదివించగా, రికార్డులను తనిఖీ చేశారా అని తహసిల్దార్ ని అడిగారు. ఒరిజినల్ సూట్ స్టేటస్ ని తనిఖీ చేయాలని, ఆర్డిఓకి నివేదిక అందించాలని తహసీల్దార్ ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. 547/7 సర్వే నంబర్ లోని భూమిని సబ్ డివిజన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తమ భర్త చనిపోవడంతో సదరు భూమిలో అర్జీదారులు 2016 నుంచి సాగు చేయడం లేదని, రెండు నెలలకు ముందు తమతో గొడవకు దిగి కులం పేరుతో దూషించారని, తమకు రక్షణ కల్పించాలని అర్జీదారులు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వీఆర్ఏ తలారి రామాంజనేయులుకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరు సమస్యపై రికార్డుల మేరకే న్యాయం చేయడం జరుగుతుందని, కోర్టు ఉత్తర్వుల మేరకు దౌర్జన్యాలకు పాల్పడరాదని, అలా దౌర్జన్యాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులకు ఎలాంటి ఇబ్బందులు సృష్టించరాదని తలారి రామాంజనేయులు అన్నదమ్ములకు సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మానాయక్, మండల సర్వేయర్ మధుర, వీఆర్వో మల్లికార్జున, ఆర్ఐ నాగభూషణం, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

యువ పారిశ్రామిక వేత్తల అడ్డాగా టీ హబ్

టీ హబ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఏలూరి

స్టార్టప్ కార్యకలాపాలపై చర్చించిన ఎమ్మెల్యే

అమరావతి, ఏప్రిల్ 8 (నవభూమి) దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ హబ్, యువ పారిశ్రామికవేత్తల అడ్డాగా ఉందని ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాదులోని అత్యున్నత ప్రమాణాలతో, అధునాతన సౌకర్యాలతో ఉన్న టీహబును ఆయన సందర్శించారు. దేశంలోనే అతిపెద్ద స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు టీ హబ్(%ు-ఎబఎ%) వేదికగా నిలిచిందన్నారు. యువ పారిశ్రామిక రాముతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి టీ హబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టార్టప్ కార్యకలాపాలపై యువ పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులతో చర్చించారు.టెక్నాలజీ స్టార్టప్ ఇంక్యుబేటర్‌గా ఉన్న టీ హబ్ సరికొత్త టెక్నాలజీలను స్టార్టప్‌లకు ఉపయోగపడుతుందన్నారు. నూతన స్టార్టప్‌లకు టీ హబ్ ఒక వేదికగా నిలుస్తుందన్నారు.

ముగిసిన వసంత నవరాత్రులు

త్రిపురాంతకం-నవభూమి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రిపురాంతకేశ్వరస్వామి, బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవార్ల ఆలయాల్లో నిర్వహిస్తున్న ఉగాది వసంత నవరాత్రులు సోమవారం ముగిశాయి. గత నెల 30వ తేదీ నుంచి నవరాత్రులు నిర్వహిస్తుండగా సోమవారం గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన, మండపారాధన, గోపూజ, సప్తశతి పారాయణం, కలశపూజ, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు నాగఫణిశాస్త్రి, ఫణీంద్రకుమార్‌శర్మ, ఆలయాల ప్రధా న అర్చకులు ప్రసాదశర్మ, విశ్వన్నారాయణశాస్త్రి ఆధ్వర్యంలో బలిహరణ పూజలు, వసంతోత్సవం, సంప్రోక్షణ అనంత రం పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాత్రిపుర సుందరీదేవి సేవాసమితి మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు. కార్యక్రమం లో ఈవో డి.రజనీకుమారి, సి బ్బంది, భక్తులు పాల్గొన్నారు.మండలంలోని చినమనగుండం, గొట్లగట్టు గ్రామాలలో రెండవరోజు సోమవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా రామాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం నుండి భక్తులు దేవాలయానికి వెళ్లి సీతాసమేత పట్టాభిరామస్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. రాత్రికి సీతాసమేతరామస్వామిని వేదపండితులు ప్రత్యేకంగా అలంకరిచారు. పల్లకిలో అశీనులైన పట్టాభిరామస్వామి కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు పల్లకిలో మంగళవాయిద్యాల నడుమ గ్రామంలోని వీధులలో స్వామివారిని ఊరేగించారు. అదేవిధంగా గొట్లగట్టు గ్రామంలో రెండవరోజు స్వామివారిని హనుమంత వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు.పట్టణంలోని పాతబద్వేల్ రోడ్డులోని సీతారామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి నవరాత్రులు వైభవంగా ముగిశాయి. చివరిరోజు సోమవారం దేవస్థానంలో ముగింపు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులందరికీ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం సీతారామస్వామి వారి గ్రామోత్సవం కనుల పండువగా మహిళలు, చిన్నారుల కోలాట ప్రదర్శనల నడుమ గ్రామోత్సవాన్ని దేవస్థాన కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

ఒంగోలు-నవభూమి:మీ కోసం కార్యక్రమంలో వచ్చే అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తమీమ్ అన్సారియా హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో సోమవారం జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలు రకాల సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈసందర్భంగా అధికారులతో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ అన్సారియా మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలన్నారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి అర్జీపై సంబంధిత అధికారులు అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలన్నారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. అధికారులు ప్రతిరోజు లాగిన్ అయ్యి ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులను పరిశీలించాలన్నారు. సాంకేతిక సమస్యల వల్ల క్షేత్ర స్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టంగా తెలియజేయాలన్నారు. అటువంటి అర్జీలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో చిన ఓబులేషు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్సన్, మాధురి, డిప్యూటీ కలెక్టర్ పార్థసార?థి, వివిధశాఖల అధికారులు ఉన్నారు.